నిజం ప్రాయధం మా ధర్మం

# టీ మీడియా

T MEDIA | TELUGU DIGITAL

డిజిటల్ తెలుగు దినపత్రిక

11వ వార్షికోత్సవం 2016 - 2026 ధన్యవాదాలు!

విద్య, వైద్యం

విద్య | వైద్యం



## ఉన్నత విద్యకు చేరేలోపే 73 శాతం మంది డ్రాప్‌అవుట్

### పార్లమెంటరీ కమిటీ తీవ్ర ఆందోళన



టీ మీడియా, ఆగస్టు 14

దేశంలో దాదాపు 73 శాతం మంది విద్యార్థులు హయ్యర్ సెకర్శండరీ పూర్తి చేయకముందే చదుఫకు దూరఊబూర్గవి పార్గమెంటరీ కమిట్ శెజ్జిదిదించింది. పాఠశాలల సంఖ్య, విద్యార్థుల నమోటు, డ్రాప్‌అవుట్, వసతులపై కీలక అంశాలను గర్హిలీ 10వ నివేదికను లోక్‌సభకు సమర్పించింది.

**పాఠశాలల సంఖ్య తగ్గుదల (యూడైస్ 2024-25 ప్రకారం)**

| ప్రాథమిక స్థాయి (1-5 తరగతులు) | ఉపాధ్యా స్థాయి (6-8 తరగతులు) | సెకండరీ స్థాయి (9-10 తరగతులు) | హయ్యర్ సెకండరీ (11-12 తరగతులు) |
|---|---|---|---|
| 9,11,032 | 4,12,805 | 1,61,808 | 90,866 |

**విద్యార్థుల సంఖ్య తగ్గుదల**

| ప్రాథమిక స్థాయి (1-5 తరగతులు) | ఉపాధ్యా స్థాయి (6-8 తరగతులు) | సెకండరీ స్థాయి (9-10 తరగతులు) | హయ్యర్ సెకండరీ (11-12 తరగతులు) |
|---|---|---|---|
| 6.18 కోట్ల+ | 4.08 కోట్ల | 2.36 కోట్ల | 1.64 కోట్ల |

దాదాపు **73%** మంది విద్యార్థులు హయ్యర్ సెకండరీ పూర్తి చేయకముందే చదువు మానేస్తున్నారు.

### దివ్యాంగ విద్యార్థులకు వసతుల కొరత

- సగానికి పైగా పాఠశాలల్లో దివ్యాంగ విద్యార్థులకు అనుకూల సౌకర్యాలు లేవు.
- కేవలం 5,23,143 పాఠశాలల్లోనే అనుకూల మరుగుదొడ్లు ఉన్నాయి.
- 8,08,466 పాఠశాలల్లో మాత్రమే ర్యాంపులు, హ్యాండ్‌రైల్స్ ఉన్నాయి.

### నిధుల వినియోగంపై ప్రశ్నలు

- దివ్యాంగ మరుగుదొడ్ల కోసం కేటాయించిన రూ.482 లక్షల్లో ఖర్చు చేసింది కేవలం రూ.2.60లక్షలు.
- ప్రత్యేక విద్యా బోధకుల నియామకానికి రూ.962 లక్షలు మంజూరు చేయగా.. రూ.80.50 లక్షలు మాత్రమే ఖర్చయ్యాయి.

తెలంగాణలో

## MBBS, BDS ఫీజులు ఖరారు..

తెలంగాణలో ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ నాన్‌మైనారిటీ, మైనారిటీ మెడికల్, డెంటల్ కాలేజీలల్లో MBBS, BDS ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం కీలక ఊరటనిచ్చింది. 2026-29 బ్లాక్ పీరియడ్‌కు సంబంధించి అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్, డెంటల్ కోర్సుల ఫీజులను ఖరారు చేస్తూ కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్ జారీ చేసింది.



### MBBS ఫీజులు ఎంతంటే?

- కన్వీనర్ కోటా (కేటగిరీ-ఏ): ఎడాదికి రూ.60,000
- మేనేజ్‌మెంట్ కోటా (కేటగిరీ-బి): ఎడాదికి రూ.11.55 లక్షల నుంచి రూ.13 లక్షల వరకు (కాలేజీని బట్టి)



ఆంధ్ర ప్రదేశ్‌లో

## 6 కొత్త పైలట్ శిక్షణ కేంద్రాలు

కర్నూలు, రాజమహేంద్రవరం, కడప విమానాశ్రయాల్లో పైలట్ శిక్షణా కేంద్రాలను (FTVO) ఏర్పాటు చేయనున్నారు. తిరుపతి విమానాశ్రయంలోనూ ఏర్పాటు చేసే ప్రతిపాదనలపై అధికారులు పరిశీలిస్తున్నారు.

- కర్నూలులో రెండు FTVOలు – ఒకటి ఈనెల 22న ప్రారంభం
- రాజమహేంద్రవరం – రెండు FTVOలు, 6 నెలల్లో అందుబాటులోకి
- కడప – రెండు FTVOలు, టెండర్ల ప్రక్రియ ప్రారంభం
- ఒక్కో FTVOలో 30-40 మంది శిక్షణకు అవకాశం
- 180 గంటల ఫ్లైట్ ట్రైనింగ్‌తో కమర్షియల్ పైలట్ లైసెన్స్‌కు అర్హత



### ఇవాళ ముఖ్యాంశాలు



- దేశవ్యాప్తంగా భారీ వర్షాలు – పలు రాష్ట్రాల్లో అలర్ట్
- రైతులకు మంచి వార్త – పంట బీమా క్లెయిమ్‌ల పరిశీలన
- పెట్రోల్, డీజిల్ ధరలు స్వల్పంగా కొనసాగింపు
- దివ్యాంగుల హక్కుల పరిరక్షణపై కేంద్ర చార్జీల్లో సూచనలు

### ఈ రోజు వాతావరణం

| | |
|---|---|
| గరిష్ఠ ఉష్ణోగ్రత | 33°C |
| కనిష్ఠ ఉష్ణోగ్రత | 24°C |

### కరెన్సీ మార్పిడి (14-08-2026)

| | | |
|---|---|---|
| USD (డాలర్) | ₹ 83.12 | ↑ |
| EUR (యూరో) | ₹ 96.45 | ↑ |
| GBP (పౌండ్) | ₹ 112.36 | ↑ |
| SAR (సౌదీ రియాల్) | ₹ 22.16 | ↑ |